క్లుప్తంగా

మండల అధ్యక్షుడిగా రమేశ్

రేగొండ: కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్య పేట గ్రామానికి చెందిన వావిలాల రమేశ్‌ను పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ఏలగొండ రాజేంద్రప్రసాద్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. మండలంలో పద్మశాలి కులబాంధవుల ఐక్యతకు, రాజకీయంగా ఎదుగుదలకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ అధ్యక్షుడిగా వెంకటేశ్



రేగొండ: తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రేగొండ మండల యూత్ అధ్యక్షుడిగా కూతడి వెంకటేశ్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల స్వామి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. మండలంలో కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కాగా, వెంకటేశ్‌ను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు సుల్తాన్ సంతోష్, ప్రధాన కార్యదర్శి కేతిరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్‌ను వీక్షించిన నాయకులు

గోవిందరావుపేట: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెలలో దేశ ప్రజలందరికీ సందేశాన్ని ఇచ్చే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో నాయకులు పస్రాలో వీక్షించారు. అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, మేర్గు సత్యనారాయణ, వలపదాసు రవిశంకర్, యార్లగడ్డ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

వాజేడు: మండల పరిధిలోని మండపాక గ్రామంలో గుడుంబాను విక్రయిస్తున్న సావిరి సారయ్యను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. మండపాక గ్రామంలో ఆదివారం ఏఎస్‌ఐ లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ హరిప్రసాద్, కానిస్టేబుళ్లు జనార్థన్, తిరుపతిలతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కావిరి సారయ్య 40 లీటర్ల సారాను తెచ్చి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. అతడిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడంతో పాటు గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మొగుళ్లపల్లి: మండలంలోని పోతుగల్లు వాగు నుంచి కోర్కిశాల గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. పోతుగల్లు శివారులో ఆదివారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పెద్ద వాగు నుంచి టేకుమట్ల మండలం రామకృష్ణపురానికి చెందిన ట్రాక్టర్లలో మండల పరిధిలోని కొర్కిశాల గ్రామానికి ఇసుకను తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు వాహన యజమానులైన పులి రాజేందర్, ఈర్ల రమేశ్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అవగాహన సదస్సు

టేకుమట్ల: రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఆదివారం మండల కేంద్రంలో రాజకీయ అవగాహన సదస్సు నిర్వహించినట్లు జనసేన నాయకుడు ఆకుల శ్రీకాంత్ పేర్కొన్నారు. అనంతరం పంచాయతీరాజ్ విధులు , ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు నిమ్మల ప్రవీణ్, చారీ, మహిపాల్, దుడం రాజు, సాధిక్, రాజేష్, మనోజ్, రమేష్, పవన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బిజీ.. బిజీగా రైతన్న

- ముమ్మరంగా వరినాట్లు
- 8 వేల ఎకరాల్లో వరి, 4 వేల ఎకరాల్లో ఇతర పంటల సాగు



నాట్లు వేస్తున్న మహిళలు



నారు మోస్తున్న రైతు

మొగుళ్లపల్లి : వానాకాలం సీజన్ ముగిసి యాసంగి సీజన్ వచ్చింది. యాసంగి సాగులో ప్రధానంగా వరి పంటలను అధికంగా సాగు చేస్తున్నారు. మొక్కజొన్న ఇతర పంటలను ఇప్పటికే సాగు చేశారు. వానాకాలం వరి కోతలు ముగిసిన నేపథ్యంలో యాసంగి వరి సాగులో రైతన్న బిజీబిజీగా ఉన్నారు.

దాదాపు 12 వేల ఎకరాల్లో యాసంగి సాగు..

మండలంలో రబీ సీజన్‌లో 8 వేల ఎకరాల్లో వరి, 4 వేల ఎకరాల్లో మిగతా పంటలను సాగు చేస్తున్నారు. మండలంలోని మొగుళ్లపల్లి, రంగాపురం, వేములపల్లి, మొట్లపల్లి, ఇస్సిపేట, తదితర గ్రామాల్లో రైతులు, కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మండలంలో వానాకాలం సాగులో చీడ పీడలతో రైతులకు దిగుబడి కలిసిరాలేదు. అలాగే వర్షాలతో పంటలు కొట్టుకొని పోయాయి, దిగుబడులు తగ్గడంతో అప్పులు రైతుల నడ్డి విరిశాయి. దీంతో చేసిన అప్పులు తీర్చాలనే పట్టుదలతో యాసంగిపైనే ఆశలు పెంచుకున్నారు. ముఖ్యంగా బోర్లు, బావులు చెరువుల కింద రైతులు వరినాట్లు వేసేందుకు దుక్కులను దున్నడం పనుల్లో నిమగ్నమయ్యారు. అలాగే నీటిపారుదల సౌకర్యం లేని రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.

మొక్కజొన్నపై రైతుల ఆసక్తి

చెరువులు, బావులు, బోర్లలో నీరు ఉండడంతో రైతులు పత్తి స్థానంలో మొక్కజొన్న వేసేందుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. అప్పులు తెచ్చి పత్తిపంటను సాగు చేయగా ప్రతికూల వాతావరణంతో, వర్షాల కారణంగా పత్తి పంటలు పూర్తిగా దెబ్బతినడంతో అప్పులను పూడ్చుకునేందుకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పంటలను వేస్తున్నారు. మొక్కజొన్న పంటలో పంట ఆరంభంలో కత్తెర పురుగు పంటను ఆశిస్తుంది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును నివారిస్తే మొక్కజొన్న పంటతో అధిక లాభాలు ఆర్జించవచ్చని వ్యవసాయాధికారులు రైతులకు సూచిస్తున్నారు. రబీలోనైనా మొక్కజొన్నతో లాభసాటి కలుగుతుందని ఆశతో రైతులు మొక్కజొన్నపై ఆసక్తి కనబరుస్తున్నారు.

పెట్టుబడి వృథా అయింది



"యాసంగి పనులు బాగా ఉన్నాయి. రోజూ పొద్దుగాల చేసుకుపోతం. పత్తి ఏరిపించడం, అన్ని పనులు మేమే చూసుకోవాలి. వానాకాలంలో వర్షాల కారణంగా వరి పంట కొట్టుకుపోయింది. పెట్టిన పెట్టుబడి వృథా అయింది.

– అరికాంతపు అన్నారెడ్డి, రైతు మొగుళ్లపల్లి

మొక్కజొన్న సాగు చేశా..



పత్తి పంట సాగు చేయగా ఎర్రపురుగు రావడంతో దిగుబడి రాలేదు. దీంతో పత్తి పంటను తీసేసి మొక్కజొన్నను వేశాను. పత్తిలో వచ్చిన నష్టాన్ని మొక్కజొన్నతో నైనా తీర్చుకోవాలి.

– వీరమల్లు రైతు

బాధిత కుటుంబాలకు పరామర్శ



చిట్యాల: పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ: మండలంలోని కొత్తపల్లి (బి) గ్రామానికి చెందిన అడప కొమురయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకుడు హింగే మహేందర్ ఉన్నారు.

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన మొలుగూరి సారమ్మ, చిదిరాల వెంకట్‌రెడ్డి, మండల కేంద్రానికి చెందిన ముసాపూరి లక్ష్మి, పెరుమాండ్ల జగన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బుర్ర నవ్య ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, నాయకులు తౌటం నవీన్, రాజేందర్‌గౌడ్, పుట్టపాక మహేందర్, జంబుల తిరుపతి, చంద్రమౌళి, పిట్ట సురేష్, రమణాచారి, పెరుమాండ్ల రవీందర్, ఆరెపల్లి సమ్మయ్య, చేరి రవీందర్, ఏలేటి రాజు, శ్రీనివాస్, నరేష్ రవి తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతు

సాక్షి ఎఫెక్ట్..



పైపులైన్‌కు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

చిట్యాల: మండలంలోని అందుకుతండా గ్రామంలో పది రోజుల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కారణంగా రోడ్డు మొత్తం బురదమయం కావడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోడ్డా.. మురికి కాల్వా అనే శీర్షికన ఆదివారం 'సాక్షి'లో ప్రచురితమైంది. ఈ మేరకు సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతు చేసి నీటిని సరాఫరా చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ 'సాక్షి'కి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారిపైనే వారసంత

మంగపేట: మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై వారసంత నిర్వహించడంతో చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు సంవత్సరాల నుంచి మంగపేట మండల కేంద్రంలో వారసంత కొనసాగుతోంది. సంత నిర్వహణకు అనువైన స్థలం లేక పోవడంతో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా, ములుగు, పరకాల ప్రాంతాలతో పాటు పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి చిరువ్యాపారులు కూరగాయలు, ఎండు, చేపలు, పండ్లు, తదితర నిత్యావసర సరుకులను తీసుకువచ్చి సంతలో విక్రయాలు నిర్వహిస్తుంటారు. నిత్యం మండల కేంద్రానికి వచ్చిపోయే ఆటోలు, ఆర్టీసీ బస్సులు, తదితర వాహనాలతో రద్దీగా ఉండే వైఎస్సార్ సెంటర్ నుంచి ఏటూరునాగారం–బూర్గంపాటు ప్రధాన రోడ్డు, కోమటిపల్లికి వెళ్లే ప్రధాన రో డ్డుపై సంత నిర్వహణ కొనసాగుతోంది. దీనికి తోడు సంతలో ఆరు దాటిందంటే చాలు చీకటిలో వ్యాపారం చేయడం కష్టతరంగా ఉండడంతో వ్యాపారులు మరింత ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వార సంత నిర్వహణకు అనుకూలమైన ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

రేపటి నుంచి గ్రామసభలు

మంగపేట: మండలంలోని 25 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఈనెల 21 నుంచి 24 వరకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలపై గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బానోత్ భద్రు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తిచేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ఆయాశాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో ఈనెల 16 నుంచి ఈనెల 20 వరకు నిర్వహించిన సర్వే వివరాల జాబితాను ఆయా గ్రామసభలలో వెల్లడించనున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన జాబితాలో పేర్లు రాని అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు అందుబాటులో ఉండి గ్రామ సభలకు తప్పక హాజరుకావాలని కోరారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

కాటారం: మండలంలోని దామెరకుంటలో శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో పటేల్ ఐ కేర్ సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎనగంటి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబు ఆదేశాల మేరకు పటేల్ ఐ కేర్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మాజీ సర్పంచ్ రఘువీర్ తెలిపారు. గ్రామంలోని 122 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. 78 మందిని గుర్తించి ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తం రేకూర్తి తీసుకెళ్లనున్నట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కోడిపల్లి రాము, జిల్లెల సాగర్, పానగంటి రవితేజ, మోతి నారాయణ, కోడిపల్లి సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులో చేర్పులపై సర్వే..



సర్వే చేస్తున్న అధికారులు

వాజేడు: మండల మండల వ్యాప్తంగా ఆదివారం ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో రేషన్ కార్డులో చేర్పులు, తొలగింపులపై సర్వే నిర్వహించారు. రేషన్ కార్డుల్లో లేని కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడంతో, మృతి చెందిన, కుటుంబం నుంచి వేరు కాబడిన కుటుంబ సభ్యుల పేర్ల తొలగింపునకు ప్రజాపాలన, మీ సేవ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులను చేసుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల ఆధారంగా ఎంపీఓ, పంచాయతీల కార్యదర్శులు వారి ఇళ్లకు వెళ్లి సర్వే చేశారు. మండలానికి 1582 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 679 సర్వే చేసినట్లు ఎంపీఓ తెలిపారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



రేగొండ: సర్వేను పరిశీలిస్తున్న సునీల్ కుమార్



కాటారం: సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

- మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్

రేగొండ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ వంటి పథకాల అమలుకు అధికారులు పకడ్బందీ సర్వే చేయాలని మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం రేగొండ మండలంలోని కొత్తపల్లి (బి), నారాయణపూర్, తిరుమలగిరి, కొత్తపల్లిగోరి మండలంలోని జగ్గయ్యపేట, చిన్నకోడేపాక గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు భరోసా సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబితాలో పేరు లేని లబ్ధిదారులు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ రజాక్, ఆర్ఐ నరేష్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి సారయ్య, ఏఈఓలు ప్రశాంత్, గోవర్ధన్, మాళవిక, పంచాయతీ కార్యదర్శులు రమేశ్ బాబు, మమత, చంద్రారెడ్డి, సరిత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

కాటారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు చేపడుతున్న సర్వే ఆదివారం మండలంలో కొనసాగింది. మండలంలోని పలు గ్రామాల్లో సర్వే బృందాలు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటా తిరిగి ఆయా పథకాలకు సంబంధించి వివరాలను నమోదు చేశారు. మండల కేంద్రంలో కొనసాగిన సర్వేను తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరు, సర్వే సిబ్బందిని సేకరిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే పాదర్శకంగా చేపట్టాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా చూడాలని సర్వే సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు షగీర్‌ఖాన్, బీరెల్లి కరుణాకర్, ఏఈఓ, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపురం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 1999–2000 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్రాజం, తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, రాజిరెడ్డి, సాంబయ్య, రంగారావు, పూర్వ విద్యార్థులు వెల్దండి గోవర్ధన్, బాపురావు, కోటి, శివకోటి, ఎల్లస్వామి, రవీందర్ రావు, నరసింహ, రాములు,జితేందర్, ప్రవీన్, నరేష్, కుమారస్వామి, శంకర్, కవిత, శోభ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఎస్సై కొప్పుల తిరుపతిరావు



బహుమతులు అందజేస్తున్న ఎస్సై తిరుపతిరావు

వెంకటాపురం(కె): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎస్సై కొప్పుల తిరుపతి రావు అన్నారు. మండల కేంద్రంలోని కాఫెడ్ క్రీడా మైదానంలో వెంకటాపురం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఎస్సై హాజరై మాట్లాడారు. క్రీడలు వ్యక్తిలో దాగి ఉన్న వ్యక్తిగత నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు. క్రికెట్ పోటీల్లో విన్నర్‌గా నిలిచిన కొగాల జట్టుకు, రన్నర్‌గా నిలిచిన వెంకటాపురం జట్టుకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు అశోక్, సన్ని, శివ, తదితరులు ఉన్నారు.

హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు కృష్ణబాబు



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు కృష్ణబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏ ఉన్న అభివృద్ధి ఫలాలు ఆదివాసీలకు అందటం లేదని అన్నారు. ఆదివాసీల చట్టాలు, హక్కులు అమలు కావటంలేదని అన్నారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నేడు(సోమవారం)మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలుపు నిచ్చారు. ఈ మేరకు ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, నర్సింహారావు, రామకృష్ణ, సంధ్య, పావని, శంకర్ తదితరులు ఉన్నారు.

'పెసా' గ్రామసభల్లోనే ఎంపిక చేయాలి

- ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు ఆదినారాయణ



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మంగపేట: ఏజెన్సీ ప్రాంతంలో పెసా గ్రామ సభ తీర్మానం మేరకే ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివాసీ సేన మండల ప్రధాన కార్యదర్శి కల్తి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ సేన రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు శనివారం తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓను కలిసి ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వినతిపత్రాన్ని అందజేశామన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో 1996 పెసా చట్టానికి లోబడి ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలైనా పెసా గ్రామసభల ద్వారనే అర్హులైన ఆదివాసీ గిరిజనులకు ఇవ్వాలన్నారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



చిట్యాల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి రూరల్: చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే

చిట్యాల: అధికారుల పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపూర్‌తండా శివారు చెంచుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల నోడల్ అధికారి అందుబాటులో లేకపోవడం మూలంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు అధికారిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిచేకురేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎంపీడీఓ జయశ్రీ, తహసీల్దార్ హేమ, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజమే లక్ష్యం

గణపురం: సింగరేణి భూ నిర్వాసిత గ్రామాల ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా సింగరేణి సంస్థ పని చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. ఆదివారం గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో సింగరేణి కాలరిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపుల నిర్వహణ అభినందనీయమన్నారు. భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, కేటీకే ఓసీ–3 ప్రాజెక్టు ఆఫీసర్ భిక్షమ్య, ఎస్ఓటూజీఎం కవింద్ర, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. భూపాలపల్లి, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 32 మంది లబ్ధిదారులకు అందజేశారు. మహేందర్, అప్పం కిషన్ పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి

టేకుమట్ల: హిందూ, ముస్లిం, క్రైస్తవులందరూ సోదరభావంతో మెలగాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని వెలిశాల మసీద్ ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మసీదుకు రండి అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఏ రూపంలో కొలిచినా దేవుడు ఒక్కడేనని హిందూ, ముస్లిం, క్రైస్తవులు వారి వారి ఇష్ట దైవాలను కొలుస్తారని అన్ని మతాల సారంశం ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీశ్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, నాయకులు సంపత్, శ్రీనివాస్, శాస్త్రాల కిరణ్, నాంపెల్లి వీరేశం, కిరణ్‌రావు, చిరంజీవి, కుమార్, కమురొద్దీన్, అఫ్జల్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న సతీశ్‌గౌడ్

టేకుమట్ల: మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన శాస్త్రాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్ పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. నాంపెల్లి వీరేశం, బొల్లికొండ రాజయ్య, శాస్త్రాల కిరణ్, తోడేటి కుమార్, దొంతుల శ్రీనివాస్, సుదాకర్, దాసరి కుమార్, తదితరులు ఉన్నారు.